తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
RNI: TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 8 సోమవారం 9 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




# జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాల పంపిణీ

## - సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహారించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు.

విలువలు దాటితే మేము దాటుతాం..


"కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పోగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి.

2లో

## ఏపీలోని ఈ జిల్లాలకు

# అతి భారీ వర్షాలు

## - కీలక ప్రకటన





విశాఖపట్నం,తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పటిలో వర్షాలు వీడే అవకాశం కనిపించడం లేదు. పశ్చిమ మధ్య- అనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. కళింగపట్నానికి తూర్పున 280 కిలో మీటర్లు, గోపాల్‌పూర్‌కు తూర్పు-ఆగ్నేయంగా 230 కిలోమీటర్లు, పారాదీప్‌కు దక్షిణ-ఆగ్నేయంగా 260 కిలో మీటర్లు, దిఘాకు దక్షిణంగా 390 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయ్యి ఉంది. ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రేపు (సోమవారం) సాయంత్రం లేదా రాత్రికి పూరీ - దిఘాల మధ్య వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులలో కోస్తా జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అప్రమత్తం చేసింది.శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

2లో

## రుణమాఫీ పేరుతో

# కాంగ్రెస్ వంచన చేస్తోంది

## -ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో కాంగ్రెస్ పాలన రైతుల పాలిట యమపాశంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 9నెలల కాంగ్రెస్ పాలనలో 490మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో రైతులను నయవంచన చేశారని మండిపడ్డారు. మాఫీ కాకపోవడం వల్లే మేడ్చల్ జిల్లా వ్యవసాయ కార్యాలయంలో రైతు సురేందర్ రెడ్డి ఉ రివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు.ఈ సందర్భంగా మాజీ

2లో

## యువకుడి ఎన్‌కౌంటర్‌పై

# స్పందించిన యూపీ సీఎం



## - అఖిలేష్‌పై ఫైర్..

ఉత్తరప్రదేశ్, తెలంగాణ ముచ్చట్లు : ఉత్తరప్రదేశ్‌లో సెప్టెంబర్ 5వ తేదీన జరిగిన మంగేష్ యాదవ్ ఎన్‌కౌంటర్ రాజకీయ రంగు పులుముకుంది. సమాజ్‌వాదీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్‌కౌంటర్‌పై స్పందించడంతో సీఎం యోగి ఆదిత్యనాథ్ కౌంటర్ ఇచ్చారు. మంగేష్ యాదవ్ కుటుంబంతో పాటు ప్రతిపక్షాలు యూపీ ప్రభుత్వానికి, పోలీసులకు అనేక ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వ్యక్తులే చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. మంగేష్ యాదవ్ ఎన్‌కౌంటర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తోందన్నారు. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ మాత్రం ఈ ఎన్‌కౌంటర్‌ను ప్రభుత్వ హత్యగా పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన తీవ్రమైన నేరమన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మంగేష్ యాదవ్ ఎన్‌కౌంటర్‌పై స్పందించారు.

అఖిలేష్‌పై యోగి ఫైర్..

ఒక దొంగ చనిపోవడంతో ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ ఎంతో బాధపడుతున్నారని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. డకాయిట్లను పెంచి పోషించే పార్టీ ఎస్పీ అని విమర్శించారు. ప్రభుత్వాన్ని నడపటానికి ప్రజల మద్దతు అవసరమని,

2లో


## జర్నలిస్ట్‌ల సంక్షేమానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఈరోజు (ఆదివారం) రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్

2లో



## తెలంగాణలో మార్పు

# ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

## - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : గతంలో ముఖ్య మంత్రిని జర్నలిస్టులు కలవాలంటే చాలా నెలలు ఎదురు చూసే పరిస్థితి ఉండేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్ట్‌లు కనీసం తమ అభిప్రాయాలను సీఎంకు చెప్పే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. పత్రికలు, జర్నలిస్ట్‌లను కించపరిచేలా మాట్లాడే సంస్కృతికి గత ప్రభుత్వంలో పెద్దలు శ్రీకారం

2లో

## రష్యా-ఉక్రెయిన్ వివాదంలో

# కీలక పరిణామం

## - మాస్కో వెళ్లనున్న అజీత్ ధోవల్



న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : రష్యా-ఉక్రెయిన్ మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు భారత్ మధ్యవర్తిగా వ్యవహరించబోతోందా? ఈ మేరకు త్వరలోనే తనవంతు ప్రయత్నం మొదలుపెట్టనుందా? అంటే ఔననే సమాధానవే వస్తోంది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు చేపట్టేందుకు భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ ధోవల్ ఈ వారంలోనే రష్యా వెళ్లనున్నారని కేంద్ర ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ గత రెండు నెలల వ్యవదిలో ఇటు రష్యా, అటు ఉక్రెయిన్‌లో కూడా పర్యటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ

2లో




## దేశంలో ఫస్ట్ మంకీపాక్స్

# అనుమానిత కేసు

## - అప్రమత్తం చేసిన కేంద్రం

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఇటివల గత కొన్ని రోజులుగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వెలుగులోకి వచ్చిన మంకీపాక్స్ కేసు ఇప్పుడు భారత్ కూడా వచ్చేసింది. ఇటీవల మంకీపాక్స్ సోకిన ఓ వ్యక్తికి ఈ వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. రోగిని

2లో

# సంపాదకీయం

## తెగించిన హూతీలు.. అమెరికా మూడో కంటికి గురి

దాని విలువ లక్ష రెండు లక్షలు కాదు.. రూ.250 కోట్లు.. భూమికి చాలా పైన ఎగిరే సామర్థ్యం దాని సొంతం.. కానీ, విమానం కాదు.. ఒక రోజంతా గాల్లోనే ఉండగలదు.. కానీ, ఫైటర్ జెట్ కాదు.. ఒకరకంగా చెప్పాలంటే ఇది మూడో కన్నులాంటింది అనుకోవాలి. ఇంతటి ఘనతలు, ప్రత్యేకతలు ఉన్నది ఏమిటా అనుకుంటున్నారా? ఇంతకూ ఎవరి దగ్గర ఉన్నది అనుకుంటున్నారు? ఇంకెవరి దగ్గర.. ప్రపంచానికే పెదన్న దగ్గర. అలాంటి దానిని కూల్చివేసింది ఉగ్రవాద మూక.ఇజ్రాయెల్-హమాస్య మధ్యలో దాదాపు 11 నెలల నుంచి సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో యెమెన్ కు చెందిన హూతీల ప్రస్తావన తరచూ వచ్చింది. వీరి యుద్ధంలో నేరుగా పాల్గొనకున్నా.. ఎర్ర సముద్రంలో సరకు రవాణా వాహనాలను హైజాక్ చేస్తూ కలకలం రేపారు. వీరికి అడ్డుకట్ట వేసేందుకు అమెరికా రంగంలోకి దిగింది. అయితే, తాజాగా అమెరికాకు సూపర్ డ్రోన్ గా పేర్కొనే ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ ను హూతీలు కూల్చేశారు. యెమెన్ కేంద్రంగా దాడులు చేస్తున్నారు హూతీలు. యెమెన్ లో6ని మారిబ్ గవర్నరేట్ లో తాజాగా వీరు అమెరికా డ్రోన్ ను పడగొట్టారు. కాగా, తమ నియంత్రణలోని భూభాగంపై అమెరికా వైమానిక దాడులకు పాల్పడినందుకే ఈ చర్యకు దిగామని హూతీలు ప్రకటించారు. ఏమిటీ ఎంక్యూ-9 డ్రోన్ డ్రోన్లందు ఎంక్యూ-9 డ్రోన్ వేరయా.. అంటారు. ఓ విధంగా చెప్పాలంటే ఇది సూపర్ డ్రోన్. 24 గంటల పాటు సుమారు 50 వేల అడుగుల ఎత్తులో ఎగరడమే దీనికి కారణం. అత్యంత కీలక సమాచారాన్ని సేకరించే సామర్థ్యం దీని సొంతం. అందుకే విలువ కూడా అధికమే. ఏకంగా 30 మిలియన్ల అమెరికన్ డాలర్లు (రూ.251 కోట్లకు పైగా) అని లెక్క. ఇక హూతీలు యెమెన్ తిరుగుబాటుదారులు. పదేళ్ల కిందటే యెమెన్ రాజధాని సనాను తమ వశం చేసుకున్నారు. నాటి నుంచి అమెరికా డ్రోన్లను కూల్చడమే వీరి పని. తాజాగా మారిబ్ గవర్నరేట్ లో తిరుగుతూ రహస్య సమాచారం సేకరిస్తోందని ఎంక్యూ-9ను పడగొట్టారు. ఇరాన్ మద్దతుతో.. హూతీలకు ఇరాన్ మద్దతు ఉంది. పాలస్తీనా, యెమెన్ రక్షణ తమ ధ్యేయంగా చెబుతుంటారు. ఇజ్రాయెల్ పై దాడి చేయాలన్న లక్ష్యంతో ఉన్న ఇరాన్ కు హూతీలు తోక సాయం చేస్తున్నారు. ఎర్ర సముద్రంలోని వాణిజ్య నౌకలపై దాడులు చేస్తున్నారు. తాజాగా గల్ఫ్ ఆఫ్ ఆడెన్‌లో ఓ క్షిపణితో వాణిజ్య నౌకపై దాడికి పాల్పడ్డారు.

## ఖమ్మం వరద బాధితులకు భారీ సాయం



హైదరబాద్: గత వారంరోజులుగా ఖమ్మ జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయి. దీంతో మున్నేరు వాగు పొంగి ఖమ్మం పట్టణంలోని చాలా ప్రాంతాలు ముంపునకు గురి అయ్యాయి. ప్రజలు చాలా రకాలుగా నష్టపోయారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్న సమయంలో ప్రైవేట్ సంస్థలు కూడా తమ వంతు బాధ్యతగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తూ వారి మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ ప్రతినిధులు ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం ఆ సంస్థ తరపున నిత్యావసర కిట్లను ఆదివారం అందజేశారు. రూ. 3000 విలువ చేసే ఈ కిట్లలో ప్రజలకు కావాల్సిన బియ్యం, పప్పులు, నూనే ప్యాకెట్లు, చక్కెర, ఉప్పు, కారం లాంటి నిత్యావసర సరుకులతో పాటు టవల్స్ కూడా కిట్లలో పెట్టి ఖమ్మం జిల్లాకు పంపించారు. మొత్తం రూ. 3 కోట్లతో సుమారు 10,000 వేల కిట్లను ఈ రోజు(ఆదివారం) సెక్రటేరియట్ ప్రాంగణం నుంచి ఖమ్మం జిల్లాకి వాహనాలు బయలుదేరాయి. ఖమ్మానికి చేరిన వెంటనే ఈ కిట్లను వరద భాదితులకు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,.. ఇలాంటి క్లిష్ట సమయంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఖమ్మం జిల్లాలో కిట్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ ప్రతినిధులకు ప్రభుత్వం తరపున, ఖమ్మం ప్రజల తరపున ధన్యావాదాలు. ఈ ఆపత్కాలంలో మరిన్ని ప్రైవేట్ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులను ప్రకటించిన ఎమ్మెల్యే నసీర్




గుంటూరు, తెలంగాణ ముచ్చట్లు : గుంటూరు నగరంలోని లాలాపేట ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నూతన దసరా ఉత్సవ కమిటీ ప్రకటన కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొంన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, జనసేన పార్టీ నాయకులు ఆనంద్ సాగర్, దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ ఈరంటి వరప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆలోచన ప్రకారమే 54 మంది సభ్యులతో దసరా ఉత్సవ నూతన కమిటీ ప్రకటించడం జరిగింది. గత సంవత్సరం కంటే మరింత వైభోపేతంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దసరా పండుగ ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు నూతన కమిటీ సభ్యులు చేస్తారని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలలో కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి ఆలయానికి మంచి పేరు తేవాలని కోరారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కోట శేషగిరి, నేరేళ్ళ హరి, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మార్పు ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

చుట్టారని విమర్శలు చేశారు. ప్రశ్నిస్తే జర్నలిస్టుల మీద కేసులు పెట్టే పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఎలాంటి అనుమానాలు ఉన్నా నేరుగా తమను అడగవచ్చు అని చెప్పారు. జర్నలిస్టులు ముఖ్యమంత్రిని కలవలన్న ఇప్పుడు ఆపేవారు లేరని అన్నారు. హైడ్రాపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని వివరించారు. తెలంగాణలో మార్పు ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమైందని అన్నారు. జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని మాట ఇచ్చి నిలబెట్టుకుంటున్నామని అన్నారు. రూ. 31 వేల కోట్లను రైతులకు రుణమాఫీ చేసి చూపించామని స్పష్టం చేశారు.ప్రభుత్వం వద్ద డబ్బులు లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద మనసు చేసుకుని రైతులకు న్యాయం చేశారని వివరించారు. రుణమాఫీ, వరదలను కూడా బీఆర్ఎస్ నేతలు చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## దేశంలో ఫస్ట్ మంకీపాక్స్ అనుమానిత కేసు

ఆసుపత్రిలో ఐసోలేట్ చేశారని, ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. ఆ వ్యక్తి నమూనాను సేకరించి, మంకీపాక్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించేందుకు పరీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ కేసు మూలాలను గుర్తించడానికి, దేశంలోని మరిన్ని ప్రాతాల్లో అంచనా వేయడానికి కాంటాక్ట్ ట్రేసింగ్ కొనసాగుతోందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**వివరాలు మాత్రం**

అయితే ఆ వ్యక్తి విదేశాల నుంచి తిరిగి వచ్చిన క్రమంలో జ్వరం వంటి లక్షణాలు కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. కానీ అనుమానిత రోగి వివరాలను ఆరోగ్య మంత్రిత్వ శాఖ పంచుకోలేదు. అనుమానిత రోగి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, అతన్ని ఐసోలేషన్‌లో ఉంచి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. రోగిని క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. పేషెంట్ శాంపిల్స్ టెస్ట్ రిపోర్ట్ వచ్చిన తర్వాతే ఏదో ఒక క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం అతనితో పరిచయం ఉన్న వ్యక్తులను విచారిస్తున్నారు. మంకీ పాక్స్ మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా ప్రభావితమైంది. కాంగోలో ఇప్పటివరకు దాదాపు 18 వేల మంకీ పాక్స్ కేసులు నమోదయ్యాయి.

## యువకుడి ఎన్‌కౌంటర్‌పై స్పందించిన యూపీ సీఎం

వారసత్వం కాదన్నారు. పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మంగేష్ యాదవ్ ఒక దొంగ అని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఆయుధాలతో ఆభరణాలు దోచుకోవడానికి వెళ్లాడని, అతడిని వదిలేస్తే కస్టమర్ లేదా, దుకాణ యజమానిని చంపి ఉండేవాడన్నారు. చనిపోయిన వ్యక్తి దళితుడో లేదా వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి అయిఉండవచ్చని.. కానీ ఇక్కడ చూడాల్సిన మృతుడి వర్గం కాదన్నారు. అతడు ఎలాంటి వ్యక్తి.. వదిలేస్తే ఎంతమంది ప్రాణాలు తీస్తాడనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. 2017 కి ముందు రౌడీలు, మాఫియా పోలీసులను నడిపేవారని, ప్రస్తుతం మాఫియా పోలీసులకు భయపడి యూపీ నుంచి పారిపోతున్నారన్నారు.

## ఏపీలోని ఈ జిల్లాలకు అతి భారీ వర్షాలు

కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం సూచన చేసింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాలతో పాటు యానాంలలో భారీ వర్షాలు కురుస్తాయని, ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తున్నట్టు పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే (ఫ్లాష్ ఫ్లడ్స్ ) సూచనలు ఉన్నాయని తెలిపింది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్టంగా 60 కిలోమీటర్లు బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.ఇక రానున్న మూడు రోజులు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కళింగపట్నం, భీమినిపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో అధికారులు మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గడిచిన 24 గంటలలో అత్యధికంగా విజయనగరం, కళింగ పట్నం 11 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

జోరువానలో ఎమ్మెల్యే గణబాబు పరిశీలన..

విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు.. రామకృష్ణ నగర్‌లోని కొండవాలు ప్రాంతాలను పరిశీలించారు. జోరున వర్షం నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితుల్లో ఆయన కొండవాలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈరోజు, రేపు విశాఖలో భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేతో పాటు అధికారులు అప్రమత్తమయ్యారు. కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ బొమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పటాన్ మస్తాన్ భాష

చంద్రగిరి, తెలంగాణ ముచ్చట్లు : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కు చెందిన జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ భాష కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ గౌడ్ బొమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.మా సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

## రష్యా-ఉక్రెయిన్ వాదంలో కీలక పరిణామం

నేపథ్యంలోనే అజీత్ ధోవల్ రష్యా పర్యటన పరిణామం తెరపైకి వచ్చింది.కాగా ఉక్రెయిన్ పర్యటన అనంతరం ఆగస్టు 27న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరంద్ర మోదీ భేటీ అయ్యారు. ఉక్రెయిన్ పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఫోన్ సంభాషణలోనే ఒక పరిష్కారానికి రావాలని, భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ ధోవల్‌ను రష్యా పంపించాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే అజీత్ ధోవల్ ఎప్పుడు మాస్కోకు వెళ్తారనేది తెలియరాలేదు. కాగా రష్యా-ఉక్రెయిన్ వివాదంపై మోదీ, పుతిన్ పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారని ప్రధానమంత్రి కార్యాలయం ఇటీవల ప్రకటించింది. " ప్రధాని మోదీ ఇటీవలి ఉక్రెయిన్ పర్యటనలో గ్రహించిన విషయాలను పుతిన్‌తో పంచుకున్నారు. చర్చలు, దౌత్య విధానంలో వివాదానికి ముగింపు పలికేందుకు భారత్ చేయాల్సిన సాయం చేస్తుందని మోదీ భరోసా ఇచ్చారు" అని ప్రధాని కార్యాలయం పేర్కొంది. ప్రధాని మోదీ కూడా తన వ్యక్తిగత ఎక్స్ ఖాతాలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య వివాదం పరిష్కారానికి భారత్ తన వంతు సాయం అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ

జర్నలిస్ట్‌లకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహాలు అవసరం లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## జర్నలిస్ట్‌ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని అన్నారు. 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత మాజీ సీజేఐ ఎన్వీ రమణ గొప్ప నిర్ణయం వెలువరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

## రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ వంచన చేస్తోంది

మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. " రుణమాఫీ కాలేదనే రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. మాఫీ అయితే ఎందుకు ప్రాణాలు తీసుకుంటాడు. మాఫీకి రేషన్ కార్డు లింక్ పెట్టడం వల్లే ఆ రైతు ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం బాధితుడు స్వయంగా తన బ్యాంక్ పాస్ బుక్‌పై సూసైడ్ నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడ్డాడు. కాంగ్రెస్ వల్లనే అన్నదాతల ప్రాణాలు పోతున్నాయి. రుణమాఫీ ఎగ్గొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 31సాకులు చూపింది. పెళ్లి కాకపోతే కూడా రుణమాఫీ కాలేదు. పెళ్లికి దీనికి సంబంధ ఏంటి?. ఇంకా 21లక్షల మందికి రుణాలు మాఫీ కాలేదు. ఈ పథకం కిదం లబ్ధిపొందిన వారి కంటే పొందని వారే ఎక్కువ మంది ఉన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర రైతులకు సైతం రుణమాఫీ జరగలేదు. రూ.2లక్షల కంటే ఎక్కువ రుణం ఉంటే ఆపై మ్నొత్తాన్ని అన్నదాతలే కట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కట్టొద్దని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్తున్నారు. ఎవరి మాటలు నమ్మాలి. 9నెలల కాంగ్రెస్ పాలనలో 490మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో తెలీడం లేదు. రైతుల బోనస్ బోగస్ అయ్యింది. 15ఆగస్టు కల్లా మాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి రైతన్నలను మోసం చేశారు. ఆయన అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి. రైతులు ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీ పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది" అని చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# అక్రమార్కులపై హైడ్రా ఉక్కుపాదం

## - అమీన్‌పూర్‌లో వైసీపీ నేత ఆక్రమణల కూల్చివేత



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ఆక్రమణలు చేసిన అక్రమార్కుల పాలిట ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా ఆదివారం మరిన్ని కూల్చివేతలు చేపట్టింది. అమీన్ పూర్ పెద్ద చెరువు వద్దకు చేరుకున్న హైడ్రా అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్నరు. ఆక్రమణలతో అమీన్‌పూర్ పెద్ద చెరువు కుంచించుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో రంగంలోకి దిగి.. ఎఫ్టీఎల్‌లో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. ప్రహరీ గోడ ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వైసీపీ నేత కాటసాని రాంభూపాల్‌రెడ్డికి చెందిందిగా సమాచారం. ఆయన కొన్నేళ్ల క్రితం 20 ఎకరాల భూమి కొనుగోలు చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించినట్లు తెలుస్తోంది. అయితే ప్రహరీ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. ఇంకోపక్క.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ కార్వా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లో నిబంధనలకు విరుద్ధంగా విల్లాలు నిర్మించినట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం మల్లంపేట్‌లోని లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ విల్లాలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ.. "కత్వా చెరువులో 20కి పైగా అనధికారిక విల్లాలను గుర్తించాం. ప్రస్తుతం 8 విల్లాలను కూలుస్తున్నాం. మిగిలిన విల్లాలను ఖాళీ చేయించి కూల్చేయిస్తాం. జరిగేషన్ శాఖ నిర్దేశించిన మార్కు ప్రకారం నోటీసులిచ్చి కూలుస్తాం" అని వెల్లడించారు.

**సున్నం చెరువులో..**

అమీన్‌పూర్‌లో కూల్చివేతలు జరుగుతుండగానే మాదాపూర్‌లోని సున్నం చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రా సిద్ధమైంది. అయితే స్థానికులు కూల్చివేతలను అడ్డుకున్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తూన్నారంటూ ఇళ్ల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే సామగ్రి ధ్వంసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# వరద బాధితులకు అండగా బీజేపీ

## - ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు: తెలంగాణలో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో కుండపోతగా వానలు కురుస్తుండటంతో మున్నేరు వారు పొంగి ఉధృతంగా ప్రవహించింది. దీంతో లోతట్టు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి బీజేపీ పార్టీ ముందుకు వచ్చిందని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. వరద బాధితుల కోసం నిత్యావసర వస్తువుల పంపిణీని ఈరోజు (శనివారం) ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి మూడు ట్రక్కుల్లో నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం తమ పార్టీ నేతలు ముందుకు వచ్చారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రక్కులను ఖమ్మం జిల్లాకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కోసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్ రెడ్డి, బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... ఖమ్మంలో ఏరియల్ సర్వే చేస్తుంటే చాలా బాధేసిందని అన్నారు. వరదల్లో అక్కడి ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ఉన్నారని చెప్పారు. తినడానికి కనీసం తినుబండారాలు కూడా వారికి లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారికి కనీస ఆహార పదార్థాలు అందించాలనే ఉద్దేశంతో బీజేపీ పార్టీ తరుపున నిత్యవసరాలు పంపిస్తున్నట్లు వివరించారు. కేంద్ర బృందాల పర్యటన అనంతరం వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందుతుందని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం

## - 2006-2007 బ్యాచ్ విద్యార్థులు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వారంతా చిన్ననాటి స్నేహితులు ... ఒకే చోట చదువుకున్నారు. పదవ తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగంలో కొనసాగుతున్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. అందరికన్నా మన జీవితంలో జరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు, వారితో ఉన్న జ్ఞాపకాలు ఏప్పటికీ మర్చిపోలేనిది మరపు రానివి. పదవ తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్ళీ 17 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకోవడం సంతోషంగా ఉంటుంది. పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. స్నేహితులందరూ ఆత్మీయ పలకరింపులు, ఆలింగణాల నడుమ, నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. పూర్వ విద్యార్థుల అందరం కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపు కోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2006-2007 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహం, డిజె సౌండ్ సిస్టం బాక్సులను వితరణ..



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ఉద్యమం గణేష్ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్నారు. కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో 10000 రూపాయలు గణేష్ విగ్రహం, 20000 వేల రూపాయల డీజే సౌండ్ సిస్టం బాక్సులను ఉప్పల్ చెలక గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీలకు అందించారు. ఈ సందర్భంగా గుగులోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఎటువంటి విఘ్నాలు లేకుండా విఘ్నేశ్వరుడు పూజ కనివిని ఎరుగని రీతిలో జరుపుకుంటున్న నేటి రోజు కూడ అత్యంత శోభయామానంగా గణపతిని పూజించి అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వుండాలని భక్తితో గణనాధున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ చెలక గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వామ్య పింఛను పథకంను రద్దు చేయాలి



మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: భాగస్వామ్య పింఛన్ పథకంను రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరణ చేసేలా పాలకులకు బుద్ధి ప్రసాదించాలని దైవాన్ని వేడుకున్నట్లు నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టోరేషన్ యునైటెడ్ ఫ్రంట్ ,ఎన్ఓపిఆర్ యూ , ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కురువపురం దత్తక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 16న యుపిఎస్ ,ఎన్పీఎస్ ల రద్దు కోరుతూ, కొత్త ఢిల్లీలో జరుప తలపెట్టిన భారీ సదస్సు విజయవంతం కోసం శ్రీపాద వల్లభ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. న్యూ స్కీం రద్దు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దేశ ప్రధాని కార్యాలయం వరకు గలం వినిపించేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, సన్నాహక సమావేశంలో తమ తమ అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా దైవానుగ్రహం కూడా తమ పోరాటానికి అవసరమని భావించి ఆదివారం దత్తాత్రేయ స్వామిని వారిని దర్శించుకున్నట్లు తెలిపారు.



# పారిశుద్ధ్య కార్మికుల నియామకం వేగంగా జరగాలి

మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: పారిశుద్ధ్య కార్మికుల నియామకం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందని వాటికి సంబంధించి తగిన మార్గదర్శకాలు విడుదల చేసి వేగంగా నియామకం చేపట్టాలని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడులలో స్కావెంజర్లు లేనందున పారిశుధ్యం పడకేసిందని దీనివల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని అన్నారు. ఈ విషయంపై అధికారులు వేగంగా స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని పాఠశాల విద్యార్థులకు న్యాయం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, తపస్ నాయకులు భీమ్ రెడ్డి, నర్సింలు, రవీందర్ రెడ్డి,రవీందర్, రాజంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి జ్ఞాపకార్థంగా బెంచీలు ఏర్పాటు

## -2007-2008 బ్యాచ్ విద్యార్థులు




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:గురువులను గౌరవించడం అందరి బాధ్యత అని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం వెల్టుర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2007-2008 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయుడి జ్ఞాపకార్థంగా బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు రాజశేఖర్ చారి మా మధ్య లేకపోయినా గురువు జ్ఞాపకార్థంగా స్నేహితులందరం కలిసి మూడు బెంచీలను గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోనీ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 2007-2008 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు

# హై అలర్ట్.. ఏలేరు జలాశయానికి వరదపై సీఎం, డిప్యూటీ సీఎం సమీక్ష

కాకినాడ, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలోని ఏలేరు జలాశయానికి వేగంగా వరద పెరుగుతోంది. నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. జలాశయం గరిష్ట నీటిమట్టం 24.11 టీఎంసీలు కాగా ప్రస్తుతం 21.24 టీఎంసీలకు చేరుకుంది. జలాశయానికి 12 వేలు క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో కొనసాగుతుండగా.. 5700 క్యూసెక్కులు వరద నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. అర్ధరాత్రికి 10 వేలు క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదిలే అవకాశాలు ఉన్నాయి. ఏలేరు వరద కారణంగా ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాలుకు ముంపు ముప్పు పొంచివుంది. కాగా తాజా పరిస్థితిపై జిల్లా కలెక్టర్ షాన్ మెహన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిత్యావసరాలు, త్రాగునీరు, మందులు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్‌కు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఆదేశించారు. కాగా పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో లోతట్టు ప్రాంతాలు ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే సుద్దగడ్డ వాగు వరద కారణంగా గొల్లప్రోలులో పలు కాలనీలు, పంట పొలాలు నీట మునిగాయి. ఏలేరు వరద కూడా తోడవ్వడంతో ముంపు భారీగా పెరిగే అవకాశం ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు ఆందోళనలో ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# స్త్రీలపై పెరుగుతున్న హింసాత్మక ఘటనలు తీవ్ర ఆందోళన గురిచేస్తున్నాయి

## -జమాఅతె ఇస్లామీ హింద్ ఇంద్రనగర్ శాఖ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** 'నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జరిగే జాగృతి ఉద్యమంలో భాగంగా ఆదివారం జమాఅతె ఇస్లామీ హింద్ ఇంద్రనగర్ శాఖ ఆధ్వర్యంలో మహిళా విద్యావేత్తలతో నిర్వహించిన సింపోజియం లో ఇంద్రానగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బి మాట్లాడుతూ ప్రస్తుతం మనదేశంలో మహిళల పట్ల ఉన్న సామాజిక అసమానతలు, పురుషాధిపత్యం, పక్షపాతం, వివక్షలు ఈ సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయి. ముఖ్యంగా అణగారిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, వికలాంగ మహిళలపై జరిగే లైంగిక హింస విషయంలో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కోల్‌కతాలోని ఆర్జీ కార్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచారం కేసు, బీహార్‌లోని గోపాల్‌పూర్‌లో 14 ఏళ్ల దళిత బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్, హత్య, ఉత్తరాఖండ్‌లోని ఉదమ్ సింగ్ నగర్‌లో ఒక ముస్లిం నర్సుపై జరిగిన అత్యాచారం, హత్య, మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో ఒక పాఠశాలలో ఇద్దరు కిండర్ గార్టెన్ చదివే చిన్నారులపై జరిగిన లైంగిక దాడి లాంటి ఘటనలు మన దేశంలో మహిళల పట్ల వైఖరి ఎంత తీవ్రంగా ఉందో చూపిస్తున్నాయి అన్నారు. సోషల్ వర్కర్స్ నాగమణి మాట్లాడుతూ నైతిక విలువలను ఆడపిల్లలతో సమానంగా మగ పిల్లలకు కూడా నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు ధైర్యాన్ని నేర్పాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. సమాజంలో మార్పు కోసం మన అందరం కృషి చేయాలని అన్నారు. నేటి పరిస్థితుల్లో జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం నిర్వహించే జాగృతి ఉద్యమం చాలా అభినందనీయమని అన్నారు. మైనార్టీ కాలేజ్ లెక్చరర్ సల్మా మాట్లాడుతూ నిజమైన స్వేచ్ఛ అంతర్లీనంగా నైతికతతో ముడిపడి ఉంది. నైతికత లేని స్వేచ్ఛ దారం లేని గాలిపటం లాంటిది- ప్రతి తుఫానుకు అది చెదిరిపోయి దుర్బలంగా మారుతుంది. స్వేచ్ఛా పోరాటంలో నైతికత లేకపోవడం అణచివేతకు, దౌర్జన్యానికి దారి తీస్తుంది. ఒక రకమైన అన్యాయాన్ని మరొకదానికి ప్రత్యామ్నాయంగా చేస్తుంది. నైతికత మన నిర్ణయాలకు పునాదిని ఏర్పరుస్తుంది. ఆ పునాది న్యాయం, ధర్మ సూత్రాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. వ్యక్తులు, సమాజాలు నైతిక విలువలను పాటిస్తే సామరస్యంగా, పరస్పర గౌరవంతో జీవించగలిగే వాతావరణం సృష్టించుకోవచ్చు అన్నారు. చివరిగా క్యాంపియన్ కన్వీనర్ నాజియా మాట్లాడుతూ అనైతిక కార్యకలాపాలకు అనుకూలంగా చట్టాలను రూపొందించడం కూడా సమాజంలో నేరాలు వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదం చేస్తోంది. ఈ మూల కారణాన్ని (నైతిక విలువల క్షీణత) పరిష్కరించడం ద్వారా మాత్రమే మనం సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురాగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఆరిఫా జహెరా , సుశీల,రజిని ,నవ్య, ఉమా గారు. ఫాతిమా జబీన్, ఆయేషా సిద్ధిఖ , నీలోఫర్ ,వసీమా, లుబ్నా, సాలెహా బేగంలు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి వరద సాయం...!

## - బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది
## - క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
## - తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య. షేక్ బందగి. కాచం కృష్ణమూర్తి స్తూపాల దగ్గర నేడు నివాళులర్పించి న అనంతరం అక్కడ జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ పోరాటం నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకుందని నాటి నైజాం దేశముఖ్ దొరలు జమీందారులు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున కదలారని మన దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 వచ్చిన తెలంగాణకు మాత్రం రాలేదని అన్నారు. తెలంగాణ నైజాం నిరంకుశ ఉక్కు బూట్ల కింద నలిగిపోయిందని దొరలు భూస్వాములు ప్రజలను అనేక రకాలుగా హింసించి చిత్రహింసలకు గురి చేశారని గుర్తు చేశారు. విసునూరు రాపాక రామచంద్ర రెడ్డి కొడుకు బాబు దొర మహిళలను అనేక రకాలుగా హింసకు గురి చేశారని తెలిపారు. పెత్తందార్లు ప్రజలకు కూలి ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకున్నారని ఎదురు తిరిగిన వారికి మరణం తప్పదని నైజాం దోపిడీకి వ్యతిరేకంగా 1947,49 మధ్యకాలంలో ప్రజలు ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున రగిలిందని బానిసలుగా గురైన వారు బంధకులు పట్టి పుచ్చలపల్లి సుందరయ్య. మల్లు స్వరాజ్యం దొడ్డి కొమురయ్య. చాకలి ఐలమ్మ వీరి నాయకత్వాన ప్రజలు పెద్ద ఎత్తున కదలి ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరచి బాంచన్ దొర అన్న చేతులతో బంధకులు పట్టి చాకిరి చేసిన చేతులతో వడిసెలు పట్టించారన్నారు. ఖబర్దార్ నైజాం అంటూ దున్నేవాడికి భూమి అని గర్జించారని తెలిపారు. సాయిధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాల చేత లిఖింపబడిందని ఇంతటి పోరాట చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఈ పోరాటానికి సంబంధం లేని వారు కూడా మేమే పోరాటం చేశామని చెప్పి కులం మతం రంగు పూసి గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. నేడు దేవర్పుల మండలంలోని వివిధ గ్రామాలలో 35 మంది కళాకారులతో వీర తెలంగాణ నాటక కళారూపాలు ప్రదర్శనలు ఇస్తుందని ప్రజలు సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# యస్ఆర్ బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం!

## -కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మె ళనంలో వక్తలు ఉద్ఘాటన
## -ఘనంగా గెంటేల నారాయణరావు వర్ధంతి
## -రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ
## -హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు నివాళులు అర్పిస్తూ యస్.మణిభూషనా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాది గా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నోప్రొపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13రకాలపిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా,అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్ తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకు కెటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు




మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులుమ్మ ఒడిలో జ్ఞాపకాలం!" పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిథులు ప్రారంబించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు. అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాల్వ కట్ట జాన్, గోవింద్, ప్రసంగించారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉపాలయము శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి వినాయక చవితి మహోత్యవముల ఏర్పాట్లు





భీమవరం: శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం యొక్క ఉపాలయము అయిన శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వినాయక చవితి మహోత్యవములు శనివారం ఉదయం 7.45 నిమి కు ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ చే శ్రీ స్వామి వారి కలశస్థాపన పూజతో మొదలై వివిధ కార్యక్రమాలు జరుగుటకు వాటర్ ప్రూఫ్ టెంట్ లు, లైటింగ్ ఏర్పాట్లు పనులు జరుగుతున్నాయని, 16-9-2024 ఆఖరి రోజున అన్నదానం కార్యక్రమం, శ్రీ స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం జరుగునని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in